మన నెల్లూరు
ప్రజాతీర్పు
అక్షరమే ఆయుధం
తెలుగు దినపత్రిక
MSR TV NEWS CHANEL - 24/7
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
సోమవారం 4 మార్చి 2024





# కలిసికట్టుగా పనిచేద్దాం



## నెలవల విజయశ్రీ ని గెలిపిద్దాం- ఉయ్యాల ప్రవీణ్

**సూళ్లూరుపేట మార్చి3 ప్రజాతీర్పు**

తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి నిలవలు విజయశ్రీ ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పిలుపు నిచ్చారు. టిడిపి,జనసేన పార్టీ పరిచయ కార్యక్రమం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అధ్యక్షతన ఆదివారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లోనిర్వహించారు. మిగతా 5లో...

# ఇద్దరు బలహీనులు కలిస్తే.. బలహీనులే అవుతారు..



- జీరోలైన మిమ్మల్ని కూడినా...గుణించినా వచ్చేది జీరోనే
- నెల్లూరు చేరికలతో ప్రజలంతా ఇక తన వెంటే అన్నట్లు చంద్రబాబు ధాంబికాలు
- పోటీ చేయటానికి అభ్యర్థులు దొరికితే...ప్రజలు మద్దతు పలికినట్లేనా?
- ఇచ్చిన హామీలు ఎలా ఎగ్గొట్టాలో చూపించడానికి సంసిద్ధం అంటున్నావా బాబూ?
- జగన్ మోహన్ రెడ్డి గారి పేరు ఎత్తే కనీస అర్హత చంద్రబాబుకు ఉందా?
- చంద్రబాబూ...నోరు అదుపులో పెట్టుకో..ఏదంటే అది మాట్లాడితే సహించేది లేదు.
- నీ సొంత నియోజకవర్గం నుంచి పోటీ చేయలేని నువ్వు వలసలు అంటూ మాట్లాడితే ఎలా?
- నీ ఉత్తపుత్రుడు, దత్తపుత్రుడు సొంత నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారా?
- సీబీఐ ఎంక్వైరీ వేయించుకో..నువ్వు కడిగిన ముత్యానివో...కాదో తేలిపోతుంది..

... ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు మార్చి3 ప్రజాతీర్పు**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో ఇంకా ఏం మాట్లాడుతూ టీడీపీలో చేరికల కార్యక్రమం అని శనివారం నెల్లూరుకు వచ్చిన చంద్రబాబు ఆ వేదికగా అనేక విమర్శలు చేశారు. ఎంతో అనుభవం, పరిణితితో చంద్రబాబు మాట్లాడతారని ఆశిస్తారు. కానీ చంద్రబాబు చాలా దిగజారిపోయాడు. చంద్రబాబు ప్రసంగంలో ఫ్రస్టేషన్ కనిపిస్తోంది. నాయకుల చేరికలతో టీడీపీ బలపడిందని చంద్రబాబు అంటాడు. ప్రజలు, ఓటర్లు లేరు. నాయకుల చేరికలు చాలు బలపడటానికి అని చంద్రబాబు భావిస్తున్నారు. చంద్రబాబుకు పోటీ చేయటానికి కొంత మంది అభ్యర్థులు దొరికి ఉండవచ్చు. అభ్యర్థులు దొరికినంత మిగతా 5లో...

# చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి



## జిల్లాలో మూడు రోజుల పాటు పల్స్ పోలియో

... జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు, మార్చి 3 ప్రజాతీర్పు**

జిల్లా వ్యాప్తంగా 0 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం నగరంలోని జె.వి.ఆర్ కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం నుంచి పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టామని, ఇదే స్ఫూర్తిని కొనసాగించేందుకు తల్లిదండ్రులు 0 నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు కచ్చితంగా వేయించాలని సూచించారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణాలపై సంపూర్ణ హక్కులు

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**పొదలకూరు, మార్చి 3 ప్రజాతీర్పు**

నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న ఇల్లు మంజూరైన లబ్ధిదారులందరికీ సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి రిజిస్ట్రేషన్ పత్రాలను అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం పొదలకూరులో జరిగిన ఓ కార్యక్రమంలో జగనన్న ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను మంత్రి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా పేదలందరికీ సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ పెద్ద ఎత్తున ఇంటి స్థలం తో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఏ ఒక్క నిరుపేద కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో సుమారు 30 లక్షలకు పైగా ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఇంటి స్థలం, ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ హక్కులు కల్పిస్తూ శాశ్వత ఆస్తిగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి పత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు. పొదలకూరు మండలంలో 2858 మంది జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఉండగా, అందరికీ రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివ కృష్ణయ్య, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## జగనన్న భూరక్ష కాదు..

# అది భూ భక్ష పథకం



## మా ప్రభుత్వం రాగానే అనేక అక్రమాలతో జరిగిన భూ రీసర్వే రద్దు చేస్తాం

## రైతులకు నీరు ఇవ్వకుండా14 వేల ఎకరాలు బీడు

... టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి

**పొదలకూరు మార్చి 3 ప్రజా తీర్పు**

భారీ అవకతవకలు,అక్రమాలు చోటు చేసుకున్న జగనన్న భూ రీసర్వేను తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి అన్నారు. పొదలకూరు మండలంలోని దుగ్గుంట పెద రాజుపాళెం,కొత్తకంబాలపల్లి గ్రామాలలో ఆదివారంపొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ, బాబు సూపర్ - 6 పథకాలు గురించి ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు చంద్రమోహన్ రెడ్డి, టిడీపీ సర్వేపల్లి సమన్వయకర్త మిగతా 2లో...

# ఎంపీ విజయసాయిరెడ్డి, నన్ను ఆశీర్వదించండి



మాదరాజుగూడూరు, కలివేలపాలెం గ్రామాల్లో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల శంకుస్థాపన

**నెల్లూరు మార్చి3 ప్రజాతీర్పు**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని నెల్లూరు మండలం మాదరాజు గూడూరు కలివెలపాలెం గ్రామాలలో ఆదివారం సాయంత్రం పలు అభివృద్ధి నిర్మాణ పనులను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆయన మాదరాజు గూడూరు గ్రామంలో నిర్మించిన సైడ్ డ్రైన్స్ ను ప్రారంభించారు. అనంతరం ఆ గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారంకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు మాదరాజుగూడూరు ప్రాంతంతో విడదీయరాని బంధం ఉందన్నారు. తాను సర్వేపల్లి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఈప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అప్పటినుంచి నేటి వరకు ఈగ్రామంలో అనేకమంది పెద్దలతో తనకు సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయని, అనేక మందితో తనకు మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. తాను నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి గ్రామ అభివృద్ధి కోసం అధిక సంఖ్యలో నిధులు కేటాయించడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏవిధంగా సంక్షేమం అభివృద్ధి జరిగిందో..?? ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో తేడాను ప్రతి ఒక్కరూ ఒక్కసారి బేరీజు వేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1000ల పింఛన్ తీసుకోవాలంటే రోజులు తరబడి పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగి గంటలకు కొద్ది వేచి ఉంటేనే ఇచ్చేవారని అందులో కూడా కొంత మొత్తం లంచాల రూపంలో తీసుకునే వారిని, కానీ నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ఉదయం 6వ గంటకల్లా పింఛన్లు నేరుగా తలుపుతట్టి అవ్వతాతలకు, అర్హులైన ఇతరులకు ఇవ్వడం జరుగుతున్న విషయాన్నీ ప్రజలు గమనించాలన్నారు. పొరపాటున కూడా ప్రజలు అవాస్తవాలతో కూడిన ప్రచారాన్ని చేస్తున్న ప్రతిపక్షాలకు ఓటు వేస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదం ఎక్కువగా ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాదరాజు గూడూరు సర్పంచి వెంకటేశ్వర్లు, కలివేల పాలెం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎన్డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రూరల్ ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, వైస్సార్సీపీ నాయకులు వీర రాఘవరెడ్డి, అజయ్ రెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, లేబూరు పరమేశ్వర్ రెడ్డి, లంక రామశివారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, కొండేటి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**మర్రిపాడు మార్చి 3. ప్రజా తీర్పు**

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలని, పోలియో మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించేలా చూడాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా మండలం బ్రాహ్మణపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పోలియో నివారణకు ఏకైక మార్గం టీకా, ఓరల్ పోలియో వ్యాక్సిన్ అని, 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు వైద్యారోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్ వాడీలు ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో చుక్కలు వేసే కేంద్రాలకు తీసుకెళ్లి తప్పక పోలియోచుక్కలు వేయించాలని అన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, విస్తరణ అధికారులుకొండారెడ్డి, నౌషాద్ మరియు వైద్యసిబ్బంది, వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# జగనన్న భూరక్ష కాదు., అది భూ భక్ష పథకం

(మొదటిపేజీ తరువాయి)

సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్లకి స్థానిక నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం కొత్తకంబాలపల్లిలో ఏర్పటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జగనన్న భూరక్ష పథకం కాదని జగనన్న భూభక్ష పథకమని అన్నారు. వారసత్వంగా వచ్చే ఆస్తులపై జగన్ ఫోటో ఏంటని ప్రశ్నించారు. కండలేరు ఎడమ కాలువ సమస్యల దక్షిణ కాలువ బ్రాంచ్ వన్ కెనాల్ కింద నీరు ఇవ్వకుండా 14 ఎకరాలు బీడు పెట్టించిన ఘనత వ్యవసాయ శాఖ మంత్రి కాకానికే దక్కిందన్నారు. మన పొలానికి సంబంధించి ఎవరైన ఫిర్యాదు చేస్తే 15 రోజుల లోపు ఆ పొలం మనదేనని నిర్ధారించుకోవాలని లేదంటే మనపొలం మనకు దక్కదన్నారు. అసలు రాష్ట్రంలో దుర్మార్గపు , రాక్షస పాలన కొనసాగుతుందని త్వరలో చరమగీతం పాడతామని అన్నారు.

రుస్తుం , భారత్ మైన్ లలో రోజుకు 5 నుండి 6 కోట్ల రూపాయలు దోపిడి జరిగిందని ఇలా మంత్రి కాకాణి అందరినోర్లు కొట్టి రూ.2500 కోట్లు సంపాదించారని దుయ్యబట్టారు." నిన్ను వదలం కాకాణి తిన్నదంటా కక్కిస్తామని జైలు ఊచలు లెక్కపెట్టిస్తామని హెచ్చరించారు". కండలేరు జలాశయంలో 13 టీఎంసీలు నీరున్నప్పటికి రైతులకు నీరివ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని టిడిపి హయాంలో ఇలా ఎప్పుడూ జరగలేదన్నారు. అసలు వ్యవసాయం చేతకానీ మంత్రి రాష్ట్రానికి వ్యవసాయశాఖ మంత్రిగా ఉండడం రైతుల దౌర్భాగ్యమని అన్నారు. వావిలేటిపాడు గ్రామంలో మట్టితోలుకుంటామని చెప్పి పొలం అక్రమంగా ఆక్రమించి పేదల కడుపుకొట్టారని తెలిపారు. కాకాణి ఐరన్ లెగ్ మంత్రి, ఈయన మంత్రి అయ్యాక 7 వికెట్లు లేచాయని ఓ వికెట్ అసలు జిల్లా వదిలివెళ్లిపోయిందని అన్నారు. త్వరలో జరగు అసెంబ్లి ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలోని పదిస్థానాలను క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణాధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, కోడూరు పెంచల బాస్కర్ రెడ్డి,పులిపాటి వెంకటరత్నం నాయుడు, చిరుమామిళ్ళ సత్యనారాయణ, యన్ వెంకటేశ్వర్లు నాయుడు, ఈత ముక్కల బాబు నాయుడు, దేవినేని శరత్, , పొడపాటి శరత్ నాయుడు, సాగిరాజు వెంకటేశ్వర్లు రాజు, అక్కం విజయభాస్కర్ రెడ్డి, ఉప్పు రాము, కొండూరు అంకయ్య, ముప్పాళ్ళ మనోహర్, ముప్పాళ్ళు నరసింహ, సాగిరాజు భారత్, పల్ల శంకరయ్య, చల్ల నాగయ్య, చల్ల సుధాకర్, అనుకు అంకయ్య, సంద్రపల్లి దానయ్య, మస్తాన్, పసల మనోహర్, తోట శ్రీనివాస్, పల్ల విష్ణు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీ వచ్చిన బుచ్చిరెడ్డిపాలెంనీ వదలని చెత్త



మల్దేవి కాలువ అంచు లో చెత్త వేయడం గమనార్హం

**బుచ్చి రెడ్డిపాలెం మార్చి 3 ప్రజాతీర్పు**

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ మున్సిపాలిటీ చెత్తను నడుముడైన మల్దేవి కాలువ అంచు లో చెత్త వేయడం గమనాహరం గతంలో కొట్టాల గ్రామంలో డంపింగ్ యార్డ్ ని నిర్వహించిన ఇంకా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని చెత్తను వేసి ప్రజలకు ఇబ్బందికరమైన పొగ పెట్టడం అలాగే మంట పెట్టడం దోమలు పారినపడి గ్రామ ప్రజలు ఎన్నో అనారోగ్య పాలవుతున్నారని నగరపంచాయతీలోని స్థానిక ప్రజలు ఇలాచెత్తని కాల్చడం మా దురదృష్టం అంటూ బాధను వ్యక్తం చేశారు .నగర పంచాయతీ కమిషనర్ ఇప్పటికైనా దీనిపై చరువ తీసుకొని. దుస్థితి మల్ల బుచ్చిరెడ్డి పాలెం నడిబొడ్లు జరగకుండా చూడాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేపించండి



వైకాపా కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి

**పెనుమూరు, మార్చి 3, ప్రజాతీర్పు,**

ప్రతి బిడ్డకు5 సంవత్సరముల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేపించాలని మండల వైకాపా కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో పోలియో కేంద్రం వద్ద పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు, ఈయనతో పాటు మాజీ సర్పంచ్ ప్రచార కమిటీ అధ్యక్షులు పెద్దినేని యతీశ్వర నాయుడు పోలియో చుక్కలు వేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి వారి పిల్లలను పోలియో కేంద్రం వద్దకు తీసుకువచ్చి, పోలియో చుక్కలను వేసుకోవాలన్నారు, ప్రతి బిడ్డకు2 చుక్కలు పోలియో అంగవైకల్యాన్ని పూర్తిగా తరిమి కొట్టవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలను వేసిన ఎంపీడీవో



**పెనుమూరు,మార్చి 3,ప్రజా తీర్పు**

స్థానిక పెనుమూరు బస్టాండ్ నందు పోలియో కేంద్రం నందు ఆదివారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 సంవత్సర నుండి5 సంవత్సరములు లోపు పిల్లలు తప్పకుండా పోలియో చుక్కలు వేసుకోవాలన్నారు, బిడ్డకు రెండు పోలియో చుక్కలు అంగవైకల్యాన్ని తరిమికొట్టవచ్చు అన్నారు, ఈరోజు వేసుకొని పిల్లలు రేపు సోమవారం కూడా అదే కేంద్రంలో వచ్చి వేసుకోవాలని తెలిపారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పోలియో చుక్కల ను తమ తమ తల్లిదండ్రులు బిడ్డలకు పోలియో చుక్కలను వేపించుకోవాలన్నారు, ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చిన్నారులందరికీ
## పోలియో చుక్కలు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్ లలో పోలియో చుక్కలు వేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 3 లక్షల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. ఈనెల 4,5,6 తేదీల్లో కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు, నగరవాసులు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. పెంచలయ్య,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సెలీనా కుమారి, డా . మౌనిక, డా.రమేష్ డా.కుసుమ శ్రీనివాసరావు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆత్మకూరులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు

**అనంతసాగరం మార్చి 3 ప్రజా తీర్పు**

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై ఆత్మకూరు లో అనంతసాగరం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సులు జరుగు తాయని మండల అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ ఆదివారం తెలిపారు. ఆత్మకూరులోని మండల ప్రజా పరిషత్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ సదస్సులు జరుగుతాయని ఆయన తెలిపారు.

## తల్లి దండ్రులపై తనయుడు దాడి

**మదనపల్లి మార్చి 3 ప్రజా తీర్పు**

ఆస్తి పంపకాల విషయంలో తల్లి దండ్రులపై తనయుడు ఘాతుకానికి వడి గట్టాడు. అమానుషంగా శనివారం సాయంత్రం దాడి చేసిన ఘటన ఆదివారం మదనపల్లిలో వెలుగు చూసింది. మదనపల్లి రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు... పట్టణంలోని నీరు గట్టువారిపల్లె, అయోధ్యనగర్లో కాపురం ఉంటున్న దంపతులు వెంకటరమణారెడ్డి, లక్ష్మమ్మల కుమారుడు శ్రీనివాసులురెడ్డికి భూ వివాదం ఉంది. దీంతో శనివారం సాయంత్రం తల్లి దండ్రులు దస్సం పెడుతున్నా వదల కుండా కసాయి కొడుకు శ్రీనివాసులు రెడ్డి కొట్టే దెబ్బలకు ఆ వృద్ధ దంపతులు తల్లడిల్లడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలచివేసింది

## హరి జనవాడ వాలీబాల్ కిట్ తుమ్మల



**బుచ్చిరెడ్డిపాళెం మార్చి 3 ప్రజాతీర్పు**

పంచేడు గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన 42 ప్రసన్న కుమార్ రెడ్డి ఆయన ఆదేశాల మేరకు ఈరోజు తూర్పు హరిజనవాడ యువత కు వాలీబాల్ కిట్ అందిస్తున్నా తుమ్మల ప్రసాద్ రెడ్డి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడిగా పనిచేయడం గ్రామానికి ప్రత్యేక కార్యక్రమాలపై దృష్టి.

## చిన్నపిల్లలనుపోలియో చుక్కలు



**బుచ్చిరెడ్డిపాలెం మార్చి 3 ప్రజా తీర్పు**

బుచ్చి సిహెచ్సిలో ఎంఎ పిహెచ్సి జొన్నవాడ, యుపిహెచ్సి వవ్వేరు ఆధ్వర్యంలో పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. ప్రసన్న కుమార్ రెడ్డి మనవడికి పోలియో చుక్కలు వేశారు అదనపు డాక్టర్ ఖాదర్ వలి సార్ జొన్నవాడ ఆలయంలోని పోలియో బూత్ను సందర్శించి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎంఎ పీహెచ్సీ జొన్నవాడ సీఎల్ పీహెచ్సీ బుచ్చిరెడ్డిపాలెం హాజరయ్యారు. హై రిస్క్ ఏరియాల్లో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ పిహెచ్ సి జొన్నవాడ & బుచ్చిరెడ్డిపాలెం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పలు డాక్టర్లు హాజరయ్యారు.

# ఆలయ అభివృద్ధికి స్వంత నిధులు అందచేసిన ఎమ్మెల్యే

**మర్రిపాడు మార్చి 3 ప్రజా తీర్పు**

నందవరంలోని శ్రీ విశాలాక్షీ సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తమ స్వంత నిధులు రూ.5లక్షలు అందచేశారు.ఆదివారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో నందవరం వైఎస్సార్సీపీ నాయకులకు రూ.5లక్షల చెక్కును అందచేసి ఆలయ అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. ఇటీవలే శ్రీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన విగ్రహప్రతిష్ఠ, నవగ్రహ సహిత, జీవధ్వజ, కుంభాభిషేక, నాగప్రతిష్ఠ కార్యక్రమాలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తన తండ్రి నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డితో కలసి హాజరైన విషయం విధితమే. ఆ సమయంలో గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చిన ఆలయ అభివృద్ధి పనుల కోసం స్వంత నిధుల అందచేస్తామని తెలిపిన ఎమ్మెల్యే మేకపాటి ఆదివారం ఆ మేరకు రూ.5లక్షలను ఆ గ్రామప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులకు అందచేయడం జరిగింది.



తాము కోరిన వెంటనే ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే మేకపాటికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోలియో రహిత సమాజాన్ని కోసం తోడ్పడాలి

**... అడిషనల్ డి ఎం హెచ్ ఓ ఖాదర్ వలీ**

**అనంతసాగరం మార్చి3 ప్రజా తీర్పు**

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటుఅందించి పల్స్ పోలియో కార్యక్రమం 100% చుక్కలు చిన్నారులకు అందే విధంగా ఏర్పాటు చేశామని అడిషనల్ డీఎంహెచ్వో ఖాదర్ వలీ పేర్కొన్నారు. అనంతసాగరం మండలంలోని అనంతసాగరం, కామిరెడ్డిపాడు, మంగుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతసాగరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు అడిషనల్ డి ఎం హెచ్ ఓ ఖాదరవల్లి చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతసాగరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఐదు రూట్లలో 51 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి సున్నా నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు 4020 మందికి పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. ప్రతి బిడ్డకు చుక్కలు వేయించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం డాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, శ్రావణి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో వైసీపీ నుండి టీడీపీ లోకి చేరికలు

**కావలి మార్చి 3 ప్రజా తీర్పు**

రాష్ట్ర పార్టీ దివ్యాంగుల ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు, 16వ వార్డు నేతలు ఇగుటూరి మాల్యాద్రి, పాశం రమణారెడ్డి, మోర్ల శివకుమార్ గౌడ్, వెంకట కృష్ణ గౌడ్, బాబ్జీ, పల్లపు శివ, విజయ్ ఆధ్వర్యంలో 16వ వార్డు నుండి తండోప తండాలుగా వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 16వ వార్డు నుండి 73 కుటుంబాలు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరికి తెలుగుదేశం పార్టీ కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గారు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.. ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.. కావలిని అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారు.



# 22వ డివిజన్, బి.వి. నగర్ పసుపుమయం

**నెల్లూరు మార్చి3 ప్రజాతీర్పు**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్, బి.వి. నగర్ లో వైసీపీ ముఖ్య నేత ఉమ్మడిశెట్టి కొండల రావు వారి మిత్రబృందం నేటి సాయంత్రం పెద్దలు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు నగర్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా నన్ను, రూరల్ ఎమ్మెల్యే గా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారిని ఆశీర్వదించండి. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కష్టపడే వ్యక్తి. ఆయనను మీరందరూ వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవలసిన బాధ్యత మీమీద ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లూరు రూరల్ ని అన్నివిధాల అభివృద్ధి చేస్తాం. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. గత 9 సంవత్సరాలుగా నిరంతరం పిలిస్తే పలికే ఎమ్మెల్యేగా ప్రజలమధ్యలోనే ఉన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా శక్తికి మించి కృషి చేశా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎమ్.పి. స్థానాలు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి ఘనవిజయం సాధించబోతుంది. ముఖ్యంగా నెల్లూరు పార్లమెంటు నుంచి పార్లమెంటు సభ్యుడిగా పోటీచేయబోతున్న వేమిరెడ్డి



ప్రభాకర్ రెడ్డి గారు అద్భుత విజయం సాధించబోతున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, తెలుదేశం పార్టీ ఎస్.సి. అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, క్లస్టర్ ఇంచార్జులు కంటే సాయిబాబా, జలదంకి సుధాకర్, సారంగం గున్నయ్య, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, చాట్ల నరసింహా రావు, వద్దమూడి రమేష్ చౌదరి, యోగానందం, కోటిరెడ్డి, యానాది రెడ్డి, దిలీప్ రెడ్డి, సి.హెచ్. శాంతి, సి.హెచ్. శ్రీనివాసులు, జయచంద్ర, నరసింహా, ఈశ్వర్ రెడ్డి, మురళి, నాయుడు మనోజ్ కుమార్ రెడ్డి, రాఘవ, సురేంద్ర, నారాయణ, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసమే కమలం గుర్తుకే ఓటు వేయండి



కోలా ఆనంద్ గెలుపు కోరుతూ
ఇంటింటికీ మోదీ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ
మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అసెంబ్లీ కో - కన్వీనర్

శ్రీకాళహస్తి మార్చి3 ప్రజాతీర్పు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు ఆదేశాలుతో, రాష్ట్ర కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ గారి సూచనలతో గ్రామ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ పర్యటించి, భారతీయ జనతా పార్టీ కోలా ఆనంద్ కుమార్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా విరూపాక్షిపురం పంచాయతీలోని గిరిజన కాలనీ, కొత్తకండ్రిగ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, నరేంద్రమోదీ గారు ప్రవేశ పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు చెందిన కరపత్రాలను మరియు నరేంద్రమోదీ గారి క్యాలెండర్లను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోదీ గారు పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అవి అమలు జరుగుతున్నాయా లేదా అని వికసిత్ భారత్ సంకల్ప బస్ యాత్ర ద్వారా గ్రామసభలు ద్వారా లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఉచితంగా రేషన్ బియ్యం కరోన సమయం నుంచి ఉచిత రేషన్ బియ్యం పేదలకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీకీ మరొక్కమారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్ కుమార్ కీ ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రతిఒక్కరిని కోరుతూ "కమలం గుర్తుకు ఓటు" వేయాలని ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ఓబీసీమోర్చా మండల అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు కందాటి మునిరాజ, కేతినేని బాలాజీ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, కందాటి సుబ్బరామిరెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు ఈడూరు సురేష్, మహిళామోర్చా అధ్యక్షురాలు శ్రీమతి తల్లం గీత, కాశీ రాజనేల, చిత్తికాటు బాలాజీ, యువమోర్చా అధ్యక్షులు సూరా బిందు కుమార్ రాయల్, పుచ్చకాయల కాటయ్య, శ్రీనివాసులు, గురవయ్య, ఈడూరు సురేష్, పూడి దొర బాబు, దక్కిలి శివ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం చేయనందుకు నిరసన ర్యాలీ

శ్రీకాళహస్తి మార్చి3 ప్రజాతీర్పు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి మద్యపాన నిషేధం పై మాట తప్పి, మడమ తిప్పి మద్యపాన నిషేధం హామీ అమలు చెయ్యనందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారు ఈరోజు పెద్ద ఎత్తున వందల మంది నియోజకవర్గ మహిళలతో కలిసి మద్యం దుకాణం ముందు ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి మద్యపానం తో అభిషేకం చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలో రామసేతు వంతెన దగ్గర ఉన్న మద్యం షాప్ నుండి పెళ్లి మండపం మీదుగా నాలుగు మాడ వీధుల్లో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యపాన నిషేధం పేరుతో 2019 ఎన్నికల్లో మహిళల ఓట్లతో గెలిచిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అసమర్థుడు, మోసగాడు జగన్ అన్నారు, 2024 ఎన్నికలకి పూర్తిగా మద్యం షాపులు తొలగించి ఓట్లకు వస్తానన్న జగన్ ఇప్పుడు ఏమి మొహం పెట్టుకుని ఓట్లకు వస్తాడని, మానిఫెస్టో లో ఉన్న అంశాలు బైబిల్ గాను, ఖురాన్ గాను, భగవద్గీత గా భావిస్తానని ప్రగల్భాలు పలికే జగన్ మద్యపాన నిషేధం లో హామీ నిలబెట్టుకోలేనిదానికి ఏమి సమాధానం చెప్తాడు జగన్ కి ఏ మాత్రం చిత్త శుద్ది ఉన్నా కూడా స్వచ్ఛందంగా 2024 ఎన్నికల బరిలో నుండి వైసీపీ పార్టీ



తప్పుకోవాలని మండి పడ్డారు. మాట తప్పి, మద్యపాన నిషేధం చెయ్యకుండా, అధిక ధరలతో కల్తీ మద్యం అమ్ముతూ ఆడవాళ్ళ తాళిబొట్ల తెంపుతున్నాడని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఓట్ల కోసం గ్రామాలకు వస్తే మహిళలు తరిమి తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, పేట శారద, పేట గాయత్రి, భాగ్య లక్ష్మి, కావలి శారద, అనురాధ, జయలలిత, బత్తెమ్మ, విజయ, రాధ, మాధవి, మన్యం దేవి, నాయకులు తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, చిరంజీవి, జ్యోతి రామ్, బాలాజీ, వెంకట రమణ, నితీష్, రాజేష్, హేమంత్ గౌడ్ , ముదుసు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి జలక్



23వ డివిజన్లో రివర్స్ గేర్
ఆర్భాటంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి బలవంతపు చేరికలు
మూడు దినాల్లోనే ఛీ కొట్టి సొంతగూడు వైస్సార్సీపీలో చేరిన వైనం
రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల సమక్షంలో పార్టీలో తిరిగి చేరిక
అభివృద్ధికే మా ఓటు... ఆదాలన్నకే మా మద్దత్తు

నెల్లూరు మార్చి3 ప్రజాతీర్పు

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కళ్యాణ్ నగర్ కు చెందిన గుండెబొమ్మ రవి దంపతులు, కూరాకు నరసింహులు దంపతులు వైసీపీ రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తిరిగి పార్టీలో చేరారు. గత నెల 29వ తారీఖున రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పైన పేర్కొన్న నాయకులు ఆయన నాయకత్వాన్ని ఛీ కొట్టి తిరిగి తమ సొంత పార్టీ అయినా వైఎస్ఆర్సిపిలో అభివృద్ధి ప్రదాత వైఎస్ఆర్సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఆదివారం సాయంత్రం 23 వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ - 2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి నెల్లూరు ఎంపీ కార్యాలయంలో రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు. తమకు వైస్సార్సీపీ అంటే ఇష్టమని, నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల వందలాది రూపాయలు నిధులు తీసుకొచ్చి శరవేగంగా అభివృద్ధి చేస్తున్న రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాలన్నకే మా ఓటు, మద్దత్తు అని గుండెబొమ్మ రవి దంపతులు, కూరాకు నరసింహులు దంపతులు స్పష్టం చేశారు. పార్టీలోకి తిరిగి చేరిన వారికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైస్సార్సీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని గమనించి వారి సంపూర్ణ మద్దతు తెలిపేందుకు తిరిగి పార్టీల చేరిన రవి, నరసింహులను మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తూ భవిష్యత్తులో వారికి ఎలాంటి కష్టం వచ్చినా...సమస్య వచ్చినా అన్ని విధాల అండగా ఉంటానని వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. తిరిగి సొంత పార్టీలో చేరిన గుండెబొమ్మ రవి, కూరాకు నరసింహులు దంపతులను నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు వై.మల్లికార్జున్ రెడ్డి, మస్తాన్ రెడ్డి , వీ.మల్లికార్జున్ రెడ్డి, డి ఆర్, రాజా, వెంకటేశ్వర్లు, జలాల్,తదితరులు పాల్గొన్నారు.

# కొణిదల విజయం కొట్టే లక్ష్యం అంటూ ప్రచార రథాలు



నెల్లూరు మార్చి3 ప్రజాతీర్పు

కొణిదల విజయం కొట్టే లక్ష్యం అంటూ నెల్లూరు సిటీలో ప్రారంభమైన జనసేన తెలుగుదేశం ప్రచార రథాల యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా నెల్లూరు జిల్లా నుంచి వెళ్లి అమెరికా సాఫ్ట్వేర్ కంపెనీలో అగ్రగామి గా నిలిచిన కొట్టే ఉదయ భాస్కర్ గారి ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రచార నిర్వహించేందుకై ఏర్పాటు చేసిన 25 ప్రచార రథాలను నెల్లూరు సిటీ మూడో డివిజన్ డిజిపి కళ్యాణమండపం పక్కన గల వెంకటేశ్వర స్వామి ఆలయం నందు పూజ చేసి లాంఛనంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,సిటీ పట్టణ అధ్యక్షుడు మామిడాల మధు జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి,అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు ఏటూరి రవికుమార్,హర గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నెల్లూరు నగరం నాలుగు వైపులా ఏ సందును అడిగినా అభివృద్ధికి కారణం నారాయణ గారే అంటూ తెలుపుతారు. నెల్లూరు సిటీలో జనసేన నాయకులు వేములపాటి అజయ్ గారి సూచనలతో పనిచేసే శ్రీ పొంగూరు నారాయణ గారిని గెలిపించేందుకు జనసేన నాయకులందరూ సిద్ధమని తెలిపారు. చిన్నపిల్లాడ్ని అడిగినా ఈ రోజు సిటీలో గెలిచేది నారాయణ గారి అని చెప్పారు. ఇటువంటి ప్రతిష్ఠాత్మక నిర్ణయాలకు కట్టుబడి సీట్ల ఎంపికను చేసిన పవన్ కళ్యాణ్ గారిని నిర్ణయానికి జనసేన పార్టీ వారందరూ కట్టబడి ఉన్న కట్టుబడి ఉన్నారు, వారి నిర్ణయం మేరకు పొంగూరు నారాయణ గారిని గెలిపించుకొని తీరుతామని తెలిపారు. వైయస్ఆర్సీపీ 2019లో నుంచి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన అభివృద్ధి ఎక్కడకక్కడే నిలిచిపోయిందని నారాయణ గారిని గెలిపించి అభివృద్ధి పథంలో నెల్లూరు నడిపించాలని కోరారు. అమెరికాలోని సాఫ్ట్వేర్ కంపెనీలకు అగ్రగామిగా నిలిచిన కొట్టే ఉదయ భాస్కర్ గారు సొంత రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు తన వంతు సహాయంగా ఈ ప్రచార రదాలను ప్రారంభించడం అభినందనీయమని ఆయన లక్ష్యం నెరవేరి ప్రజాప్రభుత్వం ఏర్పడి కొణిదల పవన్ కళ్యాణ్ గారు అలాగే నారా చంద్రబాబునాయుడు గారు అద్భుతమైన మెజారిటీతో గెలవాలని కోరారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,సిటీ అధ్యక్షుడు మామిడాల మధు,హరగోపాల్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి,జనసేన సీనియర్ నాయకుడు రవికుమార్,శేఖర్ రెడ్డి,వీర మహిళలు కృష్ణవేణి, నాగరత్నం,కస్తూరి,హసీనా,రేణుక, రాధమ్మ,నిర్మల,నందిని, జనసేన నాయకులు సూరి,శీను శరవణ, హేమచంద్ర యాదవ్, ప్రసన్న, వర,బన్నీ, ప్రశాంత్ గౌడ్, తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయ, మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాజీ చైర్మన్ శిరసనంభేటీ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి శాసనసభ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా జనసేన,తెలుగుదేశం పార్టీ ఐక్యతకు బలమైన మెట్టుగా నిలిచి ఉమ్మడి శాసనసభ అభ్యర్థిని నెలవల విజయశ్రీని గెలిపించి నారా చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ లకు కానుకగా ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టత్తూరు కాళేపల్లిలో వైసీపీ సర్పంచ్ టీడీపీ లో చేరిక



వైసీపీ పతనం ఆరంభమైంది .. పులివర్తి నాని

**రామచంద్రాపురం మార్చి3 ప్రజాతీర్పు**

రామచంద్రాపురం మండలం, చిట్టత్తూరు కాళేపల్లి వైసీపీకి చెందిన సర్పంచ్ చిరంజీవి రెడ్డి తన అనుచరులతో కలిసి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలు, గ్రామ సమస్యలు పట్టించుకోకపోవడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడామన్నారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న రాయలచెరువు సమస్య పరిష్కారించ లేదని వాపోయారు. చెరువు కలుషితమై గ్రామస్తులు రోగాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎంపీపీ దగ్గర బంధువు చనిపోయిన పట్టించుకోలేదని ఆరోపించారు. చివరికి పట్టా భూముల్లో తుడా రోడ్లు వేశారని చర్యలు తీసుకోమన్నా స్పందించలేదని మండిపడ్డారు. మాట్లాడే స్వేచ్ఛ లేదు.. ప్రశ్నించే హక్కు లేదు.. నిలదీసే గొంతు లేకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్నారని విమర్శించారు. బానిస సంకెళ్లు విముక్తి.. పులివర్తి నాని గెలుపు తోనే సాధ్యమని సర్పంచ్ చిరంజీవి స్పష్టం చేశారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి పార్టీలోకి వస్తున్న సర్పంచ్ చిరంజీవి రెడ్డి కి ఆయన వర్గీయులకు స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో రాయలచెరువును అభివృద్ధి చేస్తానని చెప్పాను. ఓడి పోయి చేయలేక పోయాను. రాయలచెరువు ను ప్రాజెక్టు గా తీర్చిదిద్దుతాను. ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తా.. అనుపల్లిలో 150 ఎకరాలు తీసుకుని కెమికల్ ఫ్యాక్టరీ పెట్టాలని చూస్తున్నారు. వైజాగ్ లోని కెమికల్ ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించి ఏవిధంగా నష్టం సంభవించిందో అలా జరగవచ్చున్నారు. అలాగే తలకోనతో పాటు రాయలచెరువును పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని అన్నారు. రామచంద్రాపురంను అభివృద్ధి పరిచే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే తిరుపతి నుంచి ఆర్సీ పురంకు 150 అడుగుల రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళుతానన్నారు. వైసీపీ పతనం మొదలైందని, వారంలో నోటిఫికేషన్ వస్తుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.



# ఇద్దరు బలహీనులు కలిస్తే.. బలహీనులే అవుతారు..

(మొదటిపేజీ తరువాయి)

మాత్రాన ఓటర్లు ఆకర్షితులై.. ప్రజలు మద్దతు పలుకుతారని అనుకోవటం పెద్ద పొరపాటు. నాయకులు చేరినంత మాత్రాన ప్రజలు టీడీపీ వెంట నడిచే పరిస్థితి ఉందా అన్నది చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

సీఎం జగన్ ప్రశ్నలకు చంద్రబాబు ఇంతవరకు సమాధానమే చెప్పట్లేదు

లి చంద్రబాబుకు సిద్ధం సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి కొన్ని ప్రశ్నలను సంధించారు. ప్రజలకు చంద్రబాబు ఏ మేలు చేశారో స్పష్టంగా చెప్పమన్నారు. ప్రతి కుటుంబానికి చంద్రబాబు వల్ల మేలు జరిగిందా? వైఎస్ఆర్ సీపీలాగా ఇది ముఖ్యమంత్రిగా నా వల్ల ఈ మేలు జరిగిందని చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదు. ఈ గ్రామంలో ఇది అభివృద్ధి చేశానని చెప్పే పరిస్థితీ లేదు. గ్రామాల్లో ప్రజలకు ఏమి ఇచ్చావో.. చెప్పలేవు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత వర్గాలు, రైతులు, మహిళలకు ఏ మేలు చేశారో చంద్రబాబు చెప్పుకోలేరు. బహిరంగ సభల్లో వాటికి సమాధానం చెప్పకుండా దాట వేస్తూ ఆత్మస్తుతి వల్లె వేస్తున్నారు. మరి, చంద్రబాబు అంత బ్రహ్మాండంగా పనిచేస్తే ఇన్ని ఇబ్బందులు ఎందుకు ఎదురయ్యాయి. టీడీపీ ఎందుకు బంగాళా ఖాతంలో కలసి పోయిందో చంద్రబాబు సమాధానం చెప్పాలి.

మరోసారి ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధం అంటున్న సీఎం జగన్.

లి అధికారం ఇచ్చిన ప్రజలకు ఐదేళ్లు సేవ చేశాం. మరోసారి ప్రజల సేవ చేసేందుకు మేం సిద్ధం అని సీఎం జగన్ సిద్ధమన్నారు. దానికి చంద్రబాబు సంసిద్ధం అంటున్నారు. అంటే.. గతంలో హామీలు ఇచ్చి జనాలను ఎలా మోసం చేశానో అదే పంథాలో కొనసాగటానికి సిద్ధమని చెప్పదల్చుకున్నారా? మరలా రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ అని మోసం చేయటానికి సంసిద్ధమని చంద్రబాబు చెబుతారా? తద్వారా ప్రజలను తీరని ద్రోహం చేయటానికి చంద్రబాబు సిద్ధపడుతున్నారా? జగన్ మోహన్ రెడ్డి నేను చెప్పాను.. ప్రజలకు ఇచ్చాను.. మరలా అవకాశం ఇస్తే.. మీ కుటుంబానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయటానికి సిద్ధమని జగన్ అంటున్నారు. వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టోను, పొరుగు రాష్ట్రాల మేనిఫెస్టోలను చంద్రబాబు కాపీ కొడుతున్నారు తప్ప.. సొంతంగా ఇది చేస్తానని చెప్పలేకపోతున్నాడు. ఇప్పటికే ప్రజల్లో చంద్రబాబు మోసగాడు అని బ్రాండ్ పడిపోయింది. ఇచ్చిన మాట మీద బాబు నిలబడడు. జనాలను మోసం చేస్తాడని ఓటేస్తే మనం నష్టపోతామనే భావం ప్రజల్లో ఉంది.

సొంత నియోజకవర్గమైన చంద్రగిరి వదిలి కుప్పంకు వలస వెళ్లింది చంద్రబాబే

లి చంద్రబాబు తనకున్న మోసగాడు అనే బ్రాండ్ నుంచి ఎలా బయటపడాలో తెలియక సీఎం జగన్ మోహన్ రెడ్డిని దూషించటం మొదలు పెట్టారు. నిన్న నెల్లూరు టీడీపీ సభలో చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమైనా చెప్పగలిగారా? ఈ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశానని చెప్పావా? చంద్రబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడతారా? తన్నుకుంటే పోతే అభ్యర్థులు బయటపడతారా? అసలు చంద్రబాబు నీ నియోజకవర్గం, సొంత గ్రామం ఏదో చెప్పు. చంద్రబాబు రాజకీయ జీవితం మొదలైంది ఎక్కడ? సొంతూరు నారావారిపల్లె ఉండేది ఎక్కడ. చంద్రగిరి నియోజకవర్గంలో. నీ గ్రామంలో గెలవలేక.. కుప్పంలో నిలబడిన వాడివి.. మిగతా వారిని ఇక్కడ తన్నితే.. అక్కడ పడ్డారని సిగ్గులేకుండా మాట్లాడటం ఏమిటి? ఒక్కసారి చంద్రబాబు నీ గతాన్ని తరిచి చూడు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది, వైఎస్ రాజశేఖరరెడ్డిది పులివెందుల నుంచి. తన సొంత ప్రాంతం అయిన పులివెందుల నుంచి జగన్ మోహన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. నీ సొంత ప్రాంతం నుంచి పోటీ చేయలేని నువ్వు.. నోటికి ఏది వస్తే అది మాట్లాడతావా? నీ నోటికి అడ్డూఅదుపూ లేవా? నీ కొడుకుది ఏ ఊరు. తంతే మంగళగిరి ఎందుకు బోర్లా పడ్డాడు.పవన్ కల్యాణ్‌ది ఏ ప్రాంతం. ఆయన ఏవిధంగా గాజువాక, భీమవరంలో పోటీ చేశాడు. ఒక దగ్గర పోటీ చేసి గెలవలేక.. వేరే దగ్గరకు వెళ్లిన మీరు సిగ్గులేకుండా విమర్శలు చేయటం దౌర్భాగ్యం. చంద్రబాబు స్థాయికి తగని మాటలు మాట్లాడి.. ఆక్రోశం, ఆవేశాన్ని వెల్లగక్కటం తప్ప.. ప్రజలకు ఏమీ ఉపయోగం లేదు. ఇప్పటికే చంద్రబాబుపై ప్రజల్లో నెగిటివ్ ఇమేజ్ ప్రారంభం అయింది. నెగిటివ్ షేడ్‌తో చూస్తున్నారు. చంద్రబాబు వ్యక్తిగతంగా దూషిస్తున్నాడని ప్రజలు భావిస్తున్నారు. మీ నాయకులు కూడా అదే చెబుతున్నారు. చంద్రబాబు నాయకులను పేర్చుకుని కూర్చుకుని టీడీపీ బ్రహ్మాండం అంటున్నారు. మరి, ఇంతవరకు చంద్రబాబు.. సీట్లు ప్రకటించలేక పోతున్నాడు. ఒక సీటు ప్రకటిస్తే.. వాడు డబ్బులు పెట్టుకుంటాడా? లేకపోతే ఇంకో కార్యకర్తను తొక్కైనా డబ్బున్నోడికి ఇవ్వండి. జనసేనతో అవసరం ఉంది మనవాడిని ముంచైనా వాడికి టిక్కెట్ ఇవ్వండన్నట్లు చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. 175 సీట్లు ప్రకటించకుండా బీజేపీకి కొన్ని ఎత్తిపెట్టి.. టీడీపీ జెండా మోసిన వాడిని మొన్నటి దాకా టిక్కెట్ ఇస్తానన్న చంద్రబాబు ఇవాళ అన్యాయం చేయటానికి సిద్ధపడ్డాడు.

టీడీపీతో ప్రజలు.. ఓటర్లు లేరని చెప్పకనే చెప్పిన చంద్రబాబు

నిజంగా చంద్రబాబుకు బలమే ఉంటే.. ఎందుకు ఇతర పార్టీల అండదండల కోసం అర్రులు చాస్తూ తిరుగుతున్నాడు. ఎందుకు ఇతర పార్టీలతో పొత్తుల కోసం ఆరాట పడుతున్నాడు. నాయకులు వచ్చినంత మాత్రాన ప్రజలు వస్తారా? పార్టీలతో పొత్తులు చేసుకున్నంత మాత్రాన ప్రజలు వస్తారా? అన్ని పార్టీలు, నాయకులు కలిస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి కాలేడు. సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పినవన్నీ చేశాడని ప్రజలు భావిస్తున్నారు. చంద్రబాబు చెప్పినవన్నీ ఏవీ చేయలేదని ప్రజలే చెబుతారు. ప్రస్తుతం పొత్తులు ఎలా పెట్టుకోవాలని చంద్రబాబు ఆలోచిస్తున్నాడు. కొన్ని చోట్ల అభ్యర్థులు దొరికితే జిల్లా మొత్తం వైఎస్ఆర్‌సీపీ క్లీన్ స్వీప్ అని ఎన్నిసార్లు చంద్రబాబు అనలేదు. 2014లో నెల్లూరు ప్రజలు చంద్రబాబుకు కేవలం మూడు సీట్లే ఇచ్చారు. ఈసారి నెల్లూరు జిల్లా మొత్తం టీడీపీ గెలుస్తుందని చంద్రబాబు ప్రకటించడం హాస్యాస్పదం. చంద్రబాబు ముఖం చూసి జనాలు ఎవరైనా ఓటేస్తారా? కొంతమంది నాయకులను రకరకాలుగా మభ్యపెట్టి తీసుకెళ్లావు. అంతమాత్రాన టీడీపీ బ్రహ్మాండంగా ఉందని ఎలా చెప్పగలుగుతారు.

కడిగిన ముత్యానివే అయితే సీబీఐ ఎంక్వైరీ వేయించుకో బాబూ!

లి నెల్లూరు జిల్లాకు చంద్రబాబు వచ్చినప్పుడు కాకాణి కోర్టు దొంగ అన్నారు. సీబీఐ విచారణపై చంద్రబాబు ప్రకటిస్తాడని అనుకున్నా. మరి, చంద్రబాబు అవినీతికి పాల్పడకపోతే.. సీబీఐ విచారణ వేయించుకుని ఎక్కడా అవినీతికి పాల్పడలేదని సందేశం ఏమైనా ఇస్తాడని అనుకున్నా. కానీ, తోక ముడిచి చంద్రబాబు పారిపోయాడు. అంటే.. చంద్రబాబుకు ధైర్యం లేదా. అవినీతిపరుడు అని ఒప్పుకున్నట్లేనా. దోచుకున్న మాట వాస్తవమని ప్రజలు గ్రహిస్తున్నారు.చంద్రబాబునీతిమంతుడుఅయితే.అవినీతితోకోట్లు సంపాదించక పోతే సీబీఐ విచారణకు సిద్ధంగా ఉన్నారా? పైగా కోర్టులకు వెళ్లి విచారణను అడ్డుకున్నది చంద్రబాబే. పైగా కడిగిన ముత్యానివి అనటం ఏమిటి? చంద్రబాబుది ముత్యం మొహమేనా? పైగా నన్ను ఇంతమాట అంటారా అని చంద్రబాబు అనటం సరికాదు. జనాలు తన్ని తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బావుంటుంది. ఏమి నైతికత ఉంటే.. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, జగన్ మోహన్ రెడ్డి పేరు ఎత్తే కనీస అర్హత ఉందా? నీ గబ్బు నోట వెంట జగన్ పేరు ఉచ్ఛరించటమే అపశృతిగా భావిస్తున్నాం. చంద్రబాబు నీచుడు, అబద్ధాల కోరు, నీతిమాలినవాడు.

బలహీనులైన పవన్, బాబులను కూడిన.. గుణించినా మీకు వచ్చేది శూన్యమే. పవన్ కల్యాణ్, చంద్రబాబు పొత్తులు పెట్టుకుని నడుస్తున్నామని అంటాడు. 2019 ఎన్నికలకు ముందు పవన్ ఊగిపోయాడు. నా కుటుంబ సభ్యులు, మా అమ్మను దూషిస్తే వదిలిపెడతానా అన్నాడు. ఆరోజున లోకేశ్ చేత దూషించిన సంగతి చంద్రబాబు మర్చిపోయాడా? గతాన్ని మర్చిపోయారు. ఇప్పుడు ఇద్దరు బలహీనపడిపోయారు. జగన్ మోహన్ రెడ్డి బలంగా ఉన్నారు. ఇప్పుడు ఇద్దరు బలహీనులు కలిస్తే.. బలహీనులు అవుతారు కానీ.. బలవంతులు కాలేరు. శూన్యమైన మీరు కూడిన.. గుణించినా మీకు వచ్చేది శూన్యమే. చంద్రబాబు, పవన్ ఎక్కువగా ఊహించుకుని మాట్లాడటం సరైన పద్ధతి కాదు. నెల్లూరు జిల్లాలో చంద్రబాబు స్థాయి దిగజారి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా.

మీడియా ప్రశ్నలకు సమాధానమిస్తూ..వైఎస్ఆర్‌సీపీ 175 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. కొన్ని చోట్ల మాత్రమే అభ్యర్థుల మార్పు ఉంటుందన్నారు. అది సాధారణంగా జరిగే ప్రక్రియ. చంద్రబాబు కూడా నిన్నగాక మొన్న ప్రకటించి ఇప్పుడు అభ్యర్థులను మారుస్తున్నట్లు వారి చేత ప్రకటన ఇప్పిస్తున్నాడు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు మళ్లీ అభ్యర్థులను చంద్రబాబు మారుస్తారు. పవన్ 5 సీట్లు తప్ప 19 సీట్లలో అభ్యర్థులు ఎవరో కూడా చెప్పలేదు. ఎందుకు చెప్పలేదు. ఏ పార్టీ అయినా అభ్యర్థులను మార్చటం సహజంగా జరిగే ప్రక్రియ. ఒక్కో పార్టీ విధానం ఒక్కోలా ఉంటుంది. ఎవరైతే బలంగా ఉంటాడో వారికి సీటు ఇవ్వాలనేది పార్టీ అధినాయకుడు ఇష్టం. ఇది ప్రజలకు సంబంధించిన విషయం. ఎక్కడైనా పొరపాటు జరిగితే.. స్థానిక నాయకుడిపై ఆదరణ చూపించకపోతే అది ఎన్నికల ప్రక్రియపై పడుతుంది. అందుకే సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాడు. మీరు ఎందుకు అభ్యర్థులను ఎంపిక చేసుకోలేకపోతున్నారో అన్న దానికి సమాధానం చెప్పలేదు. టీడీపీ, జనసేన కన్నా బీజేపీ మెరుగ్గా ఉన్నట్లు ఉంది. అభ్యర్థులను ఖరారు చేయబోతోందని వార్తలు వస్తున్నాయి. వైఎస్ఆర్‌సీపీ నుంచి వెళ్లిన నాయకులకు కండువా కప్పే పరిస్థితిలో చంద్రబాబు ఉన్నారు. సర్వేపల్లిలో అభ్యర్థిని ఎందుకు ప్రకటించ లేదని చంద్రబాబును మీడియా వారే అడగాల్సింది. నాపైన సోమిరెడ్డి తిరుగు తున్నారు. ఆయనకు ఇవ్వకపోవటం ధర్మం కాదు. మనసు బాధేసింది. ఇంత సీనియర్‌కు అన్యాయం జరిగిందని ఆ బాధను నేను మీడియా ముందు వ్యక్తపరి చాను. ఎన్ని సందర్భాల్లో సొంత అన్నదమ్ములు ఎన్నికల్లో పోటీ చేయలేదు. వీరంతా ఒక్కటై.. జగన్ గారిపై విమర్శలు చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ మీద ఆమె కోడలు పోటీ చేయలేదా? సంజీవ్ గాంధీ ఒకవైపు.. రాజీవ్ గాంధీ మరో వైపు రాజకీయంగా ఉన్నారు. ఒకే కుటుంబంలో సభ్యులు ఒకరిపై మరొకరు పోటీ చేసిన సందర్భాలు ఉన్నాయి. షర్మిల చెప్పే మాటలకు ఎంత క్రెడిబులిటీ ఉన్నది అనేది జనాలు చూస్తారు. గతంలో తెలంగాణలో పార్టీ పెట్టి క్రాంగెస్‌లో విలీనం చేసి..ఇప్పుడు ఏపీకి వచ్చారు. రాజకీయాల్లో కొంతమంది అనుకూలం, మరికొంతమంది ప్రతికూలంగా ఉంటారు. ఇవన్నీ రాజకీయాల్లో సహజమే. వైఎస్ఆర్‌సీపీ బలమైన పార్టీ. ఉమ్మడి నెల్లూరులో 10కి 10 స్థానాలు వైఎస్ఆర్‌సీపీనే గెలుస్తుంది. సర్వేపల్లి నియోజకవర్గంలో కొంత మందిని నేను చేర్చుకుంటున్నాను. సోమిరెడ్డి మరికొంత మందిని చేర్చుకుంటున్నారు. చేరికల ఆధారంగా గెలుపు ఓటములు ఆధారపడవు. రాజధాని కబ్జా చేసిన చంద్రబాబు నోటి వెంట (తప్పు చేయలేదు) అలాంటి మాటలు రాకూడదు. దానిపైన కూడా క్వాష్ పిటిషన్ వేసి కోర్టుకు వెళ్లాడు. నెల్లూరులో వేమిరెడ్డికి పోటీగా విజయసాయిరెడ్డి వచ్చారని ఫ్రస్టేషన్‌తో చంద్రబాబు ఊగిపోయాడు. ఎన్నికల్లో సర్వేపల్లిలో నేను పోటీ చేయటానికి సిద్ధంగా ఉన్నాను. ప్రత్యర్థిగా చంద్రబాబు ఎవరిని దింపినా భయపడే పరిస్థితి లేదు.

సమన్వయకర్త అంటేనే.. అభ్యర్థి. నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డేనని మంత్రి కాకాణి అన్నారు.

# వైసీపీ కండువా కప్పుకోవడం గర్వకారణం



భారతదేశ చరిత్రలో ఎవరూ చేయని విధంగా
విజయవాడ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన
ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి
ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం
పరితపించే వ్యక్తి మన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి
కావలిలో రౌడీయిజం చేసి ప్రతాప్ అన్నను భయపెట్టాలని
చూసే వారికి ప్రజలే బుద్ధి చెప్తారు.
ప్రతాప్ అన్నకు మా మాలల మహానాడు తరపున
సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం.
అంబేద్కర్ జెండా తప్ప ఎప్పుడూ ఏ జెండా కప్పుకోని మేము
ఈరోజు నుండి వైఎస్ఆర్ సీపీ జెండా కప్పుకుంటున్నాం.
ప్రతాప్ అన్న గెలుపు కోసం మేము ఎప్పుడు అండగా ఉంటాం.

**కావలి మార్చి3 ప్రజాతీర్పు**

నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారి నివాసం నందు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ వైయస్ ఆర్ సీపీ లోకి చేరారు.దాసరి శివాజీ గారు తో పాటు వారి సతీమణి అనురాధ గారు, కుమారుడు విప్లవ్ గారు, పరి అశోక్ గారు, మాధవ్ గారు, శాంతి గారు, సుబ్బారావు గారు, చక్రి గారు, సుమంత్ గారు, అభిలాష్ గారు, అరుణ్ గారు, సోము గారు, తో పాటు సుమారు 200 కుటుంబాలు మహిళలు యువత భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి లో చేరారు. కావలి ఎమ్మెల్యే శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు వైయస్ ఆర్ సీపీ కండువాలను కప్పి వీరుని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని పథకాలే కాకుండా అంబేద్కర్ వారసులను గౌరవించాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని భావితరాలకు గుర్తుండే విధంగా విజయవాడ నడిబొడ్డులో ఏర్పాటుచేసిన ఘనత మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని వైయస్ ఆర్ సీపీకి పట్టుకొమ్మలాంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు ఏకతాటిపై జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలియజేస్తున్నారని నా మీద అభిమానంతో దాసరి శివాజీ వారితోపాటు 200 కుటుంబాలు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పార్టీలో అందరికీ సుముచిత స్థానం ఉంటుందని తెలిపారు

# జనసేన కార్యాలయానికి విచ్చేసిన కావ్య క్రిష్ణారెడ్డి



ఎన్నికల ప్రణాళిక పై ఇరువురు కాసేపు చర్చ
భారీ మెజారిటీతో టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి
కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించుకుంటామన్న అలహరి సుధాకర్

**కావలి మార్చి3 ప్రజాతీర్పు**

కావలి తెలుగుదేశం పార్టీ- జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గారు శనివారం జనసేన కార్యాలయానికి విచ్చేశారు.. జనసేన కావలి ఇంచార్జి అలహరి సుధాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.. అలహరి సుధాకర్ గారు కావ్య క్రిష్ణారెడ్డి గారిని ఆప్యాయంగా పలకరించి స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల ప్రణాళిక పై ఇరువురు కాసేపు చర్చించారు..కావ్య క్రిష్ణారెడ్డి గారు మాట్లాడుతూ నాకు టికెట్ లభించిన అనంతరం జనసేన ఇంచార్జి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. కావలి లో టీడీపీ - జనసేన అభ్యర్థిగా నియమించిన టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు గారికి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదములు తెలిపారు. టీడీపీ, జనసేన నాయకులు కలిసి పనిచేసే విధంగా, జనసేన ఇంచార్జి సూచనలు పాటిస్తూ పనిచేయడం జరుగుతుందన్నారు. టీడీపీ - జనసేన ఒక్కటే అనే విధంగా కలిసి పని చేస్తామని తెలిపారు..అలహరి సుధాకర్ గారు మాట్లాడుతూ...టీడీపీ - జనసేన ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని తెలిపారు.. కావ్య క్రిష్ణారెడ్డి గారితో పరిచయం కోసం త్వరలో జనసేన నాయకులు, జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి మనస్పర్థలు లేకుండా పనిచేసి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుంటామన్నారు..ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలలో తప్పుడు హామీలిస్తే వేటు వేస్తాం: ఎన్నికల కమిషన్

**న్యూఢిల్లీ మార్చి 03 ప్రజాతీర్పు**

సార్వత్రిక ఎన్నికలు నిర్వ హించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలను సందర్శించి పరిస్థితులను అంచనా వేశారు. ఈనెల మొదటి వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న ఆయా రాష్ట్రాలకు చెందిన పార్టీలకు, నేతలకు ఎన్నికల సంఘం హెచ్చరి కలు జారీ చేసింది. ప్రచారంలో భాగంగా తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేయొద్దని సూచించింది. అంతే కాకుండా సామాజిక వర్గం, మతం, భాష ప్రాతిపదికన ఓట్లు అడగొద్దని, వ్యక్తుల మనోభావాలను దెబ్బ తీయొద్దని కోరింది. ఇక ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించింది. ముఖ్యంగా గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు మరింత బాధ్యతగా వ్యవ హరించాలని వార్నింగ్ ఇచ్చింది.

ప్రార్ధన మందిరాలలో ప్రచారం నిషేధం ..

అలాగే ప్రార్థనా మంది రాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారానికి వాడుకోవద్దని ఈసీ స్పష్టం చేసింది. ప్రచారంలో మర్యాద పూర్వకంగా, నైతిక బాధ్యతతో వ్యవహ రించాలని సూచించింది. సమస్యలే ప్రధానాంశాలుగా ఎన్నికల్లో ముందుకెళ్లాలని తెలిపింది. సోషల్ మీడియాలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పింది. ప్రత్యర్థులను దూషించే, కించపరిచే పోస్టులకు దూరంగా ఉండాలని పేర్కొంది.

ప్రసంగాలలోకి మహిళలను లాగొద్దు..

మహిళలపై అనుచిత వ్యాఖ్యాలు చేయరాదని, రాజకీయ నేతల కుటంబా లలోని మహిళలు, పిల్లలను ప్రసంగాలలో ప్రస్తావించ రాదని తేల్చిచెప్పింది. తాము చేసిన పనులు, చేయబోయే పనులు మాత్రమే ప్రస్తావించాలని సూచించింది..అన్ పార్లమెంటరీ పదాలతో పాటు అశ్లీల, అసభ్య పదజాలం ఉపయోగిస్తే వేటు వేస్తామని పేర్కొంది.

# పెళ్లికూతురే కానీ గ్రేట్ వాలంటీర్



పెళ్లి చేసుకునే రోజు కూడా తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి
అవ్వతాతల ముఖాల్లో ఆనందం నింపిన వాలంటీర్
ఆమె సేవలకు మెచ్చి సత్కారించిన
అరకు నియోజకవర్గ ఇంచార్జ్ రేగా మత్స్యలింగం

**అల్లూరి సీతారామరాజు మార్చి3 ప్రజాతీర్పు**

అల్లూరి సీతారామరాజు జిల్లా అంతా ఏజెన్సీ ఏరియా కాబట్టి గ్రామాల్లో చాలా మంది వృద్ధులు 1వ తారీఖున వచ్చే పింఛన్ కోసం ఎదురుచూస్తుంటారు. కాని, వారి చూపులకు ఎదురు నూతన వధువరులు వచ్చారు, తమకు పింఛన్ ఇచ్చారు, బదులు వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అసలు సంగతేంటి అంటే హుకుంపేట మండలం దుర్గం పంచాయతీ పాటిగరువు గ్రామానికి చెందిన వాలంటీర్ రోజాకు శుక్రవారం ఉదయం వివాహమైంది. అయితే శుక్రవారం ఒకటో తేదీ కావడంతో పెన్షన్ల కోసం అప్పటికే చాలా మంది ఎదురు చూస్తూ ఉన్నారు. కొత్త నెల ఒకటో తేదీ వచ్చిందంటే చాలు గ్రామీణ ఆంధ్రప్రదేశ్ లో జరిగే పెన్షన్ల పంపిణీ లో అనేక ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటూ ఉంటాయ్. ఒకటో తేదీ కోసం ఎదురు చూసే అవ్వా తాతలకు.. ఆ రోజు తెల్లవారుజామునే పింఛన్ అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని వాలంటీర్లు చాలా చిత్తశుద్ధితో అమలు చేసే క్రమంలో జరిగే సంఘటనలు మనల్ని అమితంగా ఆకట్టుకుంటున్నాయి. సీఎం జగన్ మాట కోసం క్రమశిక్షణ గల వాలంటీర్లుగా తమ నిబద్ధతను చాటుకున్న వైనం నిజంగా ప్రశంసనీయం. పెన్షన్ ఇచ్చే సమయంలో అవ్వా తాతల కళ్లలో కనిపించే ఆ ఆనందం చూసేందుకు ఏకంగా పెళ్లి పీటల మీద నుంచి భర్తతో కలిసి వెళ్లి శభాష్ అనిపించుకుంటుంది. ఈ నేపథ్యంలో అరకు నియోజకవర్గ ఇంచార్జ్ రేగా మత్స్యలింగం నేడు నూతన వధువైన వాలంటీర్ కె. రోజా రాణిను కలిసి అభినందించారు. ఇలానే తన సేవలు స్థానిక ప్రజలకు అందించాలని కోరారు. నూతన వధువరులిద్దరిని సత్కారించారు. వాలంటీరు కె. రోజారాణి మాట్లాడుతు.. తనకి ఈ అవకాశం ఇచ్చిన సీఎం జగన్ కు కృతతలు తెలిపారు. మళ్లీ జగనన్న రావాలని వాలంటీరుగా సేవలు అందింస్తున్నందుకు ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు. నూతన వధువుగా అవ్వతాతలకు పింఛన్ ఇస్తుంటే వారు సంతోషించి నన్ను ఆశీర్వదించారని చెప్పారు. చిన్న గ్రామానికి చెందిన తన సేవలను గుర్తించి సత్కరించినందుకు ధన్యవాదములు తెలిపారు

# రెండు చుక్కలు జీవితాన్ని మారుస్తుంది

మున్సిపల్ చైర్మన్ దీపిక

**నాయుడుపేట మార్చి3 ప్రజాతీర్పు**

పసిపిల్లల జీవితాల్లో చీకట్లో అలముకోకుండా రెండు చుక్కల పోలియో చుక్కల వలన వారి జీవిత కాలం ఆనందమయ మైన సంతోషాన్ని సొంతం చేసుకుంటారని ప్రతి ఒక్కరూ వారి వారి పిల్లలను పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు ఉన్న ప్రతి పసి బిడ్డకు పోలియో చుక్కల విధిగా వేయించాలని నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక తెలిపారు ఈ సందర్భంగా ఆమె పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

